Assemblies Of The Living Elohim (1. Tim 3:15) India presents............ వెలుగుకీ, చీకటికీ ఏమి సంబంధం?

# సత్యమునకై పోరాటం

Editor & Publisher :
Bro. Isaac E. Kusuma
Malikipuram - 533 253
E.G. Dist. (A.P.) India.

Website : www.aotle-india.org
E-mail : satyamunakaiporatam@gmail.com
Office : Ph : 98493 85038

Regd. Monthly Newspaper
**Postal Regd. No. H/APM/01/2009-2011**
Valid upto 12/2011
Posted on 30th of Every Month
**Annual Subscription Rs. 50/-**
To :

VOLUME : 13 ZIV-SIVAN 5770 (MARCH-APRIL 2010) PAGES:4 ISSUE 142

**హెచ్చరిక:- ఈ పత్రిక ఖండితముగా సత్యాన్వేషుల కొరకు మాత్రమే గాని క్రైస్తవ మతశాఖల వారి కొరకు కాదు**

# ఆది అపోస్తలులు – నకిలీ అపోస్తలులు

| ఆది అపోస్తలులు | | నకిలీ అపోస్తలులు | |
|---|---|---|---|
| 1. ఆది అపోస్తలులంతా ఏకత్వమును బోధించారు. | ద్వితీ 6:4 | 1. త్రిత్వమును బోధిస్తున్నారు | |
| 2. పెళ్ళిళ్ళు చేసుకున్నారు. | 1కొరింథీ 9:5, అ॥కార్య 18:1, 21:8,9 | 2. వివాహం నిషేధించి తిరుగుతున్నారు. | 1తిమోతి 14:1–3, 5:14,15 |
| 3. సబ్బాతును ఆచరించారు | లూకా 4:16, అ॥కార్య 17:2 | 3. సబ్బాతు అంటేనే వీళ్ళకు కిట్టదు | |
| 4. ధర్మశాస్త్రం ఉందని బోధించారు | మత్తయి 5:17 | 4. ధర్మశాస్త్రంతో సంబంధం లేదని బోధిస్తున్నారు | |
| 5. బైబిలు పండుగలు చేసారు. | అ॥కార్య 2:1, 20:6,16 | 5. అసలు పండుగలే లేవు అంటున్నారు | |
| 6. సమాజములలో ఇతరులకు సమయం ఇచ్చేవారు | అ॥కార్య 13:15 | 6. ఎవరికీ సమయమివ్వరు, బోధించనివ్వరు | 3యోహాను 9,10 |
| 7. పస్కా ఆచరించారు | 1కొరింథీ 5:7,8 | 7. ప్రభురాత్రిభోజనమంటూ ఇష్టంవచ్చినట్లు ఇస్తూ ఉంటారు | |
| 8. పెండ్లి అయిన వారితో కలసివున్నారు | అ॥కార్య 18:1–3 | 8. పెండ్లి అయిన వారిని అసలు కలవనివ్వరు. | |
| 9. అబద్ధబోధకులను ఖండించారు | అ॥కార్య 13:6–12 | 9. వీళ్ళదే పెద్ద అబద్ద బోధ. వీరు ఎవరిని ఖండించగలరు? | |
| 10. రక్తంలో ఉతుకుకున్న తెల్లని బట్టలు | ప్రకటన 7:13,14 | 10. భౌతికంగా తెల్లనిబట్టలు ధరిస్తారు. | |
| 11. స్త్రీల సాంగత్యమున అపవిత్రులు కానివారు | ప్రకటన 14:4 | 11. అక్షరార్ధమైన స్త్రీ అని భ్రమిస్తున్నవారు. | |
| 12. అపోస్తలులంతా తీర్పరులు | మత్తయి 19:28 | 12. 14400 అది వీరేనని భ్రమపడుతున్నారు. | |
| 13. వీరినోట ఏ అబద్ధము కనబడలేదు. | ప్రకటన 14:5 | 13. వీళ్ళ బోధ దగ్గరనుండి అన్నీ అబద్ధాలే. | |
| 14. వీరు అనింద్యులు | ప్రకటన 14:5 | 14. వీరిని ఎవరైనా ఎదిరిస్తే వాళ్ళపై అనేక నిందలు మోపుతారు. | |
| 15. సువార్త సేవలో పురుషునితో తిరిగినవారు | అ॥కార్య 15:22,26 | 15. సువార్త పేరుతో స్త్రీలను వెంటవేసుకుని తిరుగువారు | |
| 16. ఆత్మతో నడిపించబడువారు | అ॥కార్య 16:6,7, 8:29 | 16. ట్రాన్స్‌ఫర్‌తో పంపబడువారు | |
| 17. కుటుంబము, పిల్లలు కలిగినవారు | అ॥కార్య 21:8 | 17. పరిశుద్ధమైన వివాహమును నిషేదించి గాలికి తిరుగువారు | |
| 18. తండ్రిని, తల్లిని గౌరవించువారు | యోహాను 19:26 | 18. తండ్రిని, తల్లిని వారి మిషను కొరకు వదిలివేయువారు | మత్తయి 15:5 |
| 19. ఆత్మీయజ్ఞానం కలిగినవారు. | 1కొరింథీ 2:13 | 19. అక్షరార్ధమైన జ్ఞానము కలిగినవారు. | |
| 20. విశ్వాసగృహములో జీవించువారు | గలతీ 6:10 | 20. బ్రతకలేక మిషనులో దూరినవారు | |
| 21. సమాజం పేరు వాక్యానికి అనుగుణంగా వుంటుంది | 1తిమోతి 3:15 | 21. వీరి బోర్డు వాక్యానికి సరిపోదు | |
| 22. ఆజ్ఞలు పాటించుటద్వారా యావె నీతి కలిగినవారు | ద్వితీ 6:25 | 22. స్వనీతిపరులు, మనుష్యులయెదుట నీతిమంతులు | |
| 23. సత్యసువార్త, నిత్యసువార్త చేయువారు. | ప్రకటన 14:6 | 23. వేరొక సువార్త భ్రమపరచు ఆత్మతో చేయువారు | |
| 24. నిజ అపోస్తలులు | 1కొరింథీ 9:1–3 | 24. నకిలీ అపోస్తలులు, మోసగాండ్రైన పనివారు | 2కొరింథీ 11:13–15 |
| 25. అపోస్తలుల చిహ్నములు కలిగినవారు. | 2కొరింథీ 12:12 | 25. దొంగ అపోస్తలుల వేషముధరించినవారు. | |
| 26. అపోస్తలులు ఎవరితోనూ పోల్చుకోలేదు | 2కొరింథీ 10:12 | 26. వీరు మాత్రం మెస్సీయతోను, అపోస్తలుడైన సౌలుతోను తెగ పోల్చేసుకుంటారు. (ఒక్క వివాహ విషయంలోనే) | |
| 27. వివాహితులతో కలసి సేవచేసారు | అ॥కార్య 18:1–4, 1కొరింథీ 9:5 | 27. వివాహితులను వేరైపొమ్మని రహస్యబోధలు చేస్తుంటారు. వారిని విమర్శిస్తుంటారు | |
| 28. మెస్సీయకు తలవాల్చుకొనుటకు చోటులేదు. | మత్తయి 8:20 | 28. వీరు స్వంత ఇండ్లు, స్థలాలు అన్నిరకాల సదుపాయములు సేవపేరుతో సంపాదించి విశ్వాసం అంటూ ప్రజలను మోసగిస్తున్నారు | |
| 29. మెస్సీయ అధికారంతో బోధించాడు | అ॥కార్య 4:13,19,20 | 29. వీరు అధికారంగా బోధించలేరు | |
| 30. విమర్శ బోధ చేసారు | 1కొరింథీ 14:24 | 30. ఎవర్నీ విమర్శించము అంటూనే వాళ్ళ పుస్తకాలలో సత్యమును అబద్ధముగా వ్రాస్తుంటారు. | |
| 31. బెదిరింపులకు సమాధానం చెప్పారు | అ॥కార్య 4:18,19, 5:29 | 31. వీరు బెదిరించడం, దమ్ముంటే రారా అనడం చేస్తున్నారు | |
| 32. హేతువు అడుగువారికి సాత్వికముతో సమాధానం చెప్పారు. | 1పేతురు 3:16,17 | 32. ఎవరైనా వీరిని ప్రశ్నిస్తే సమాధానము చెప్పలేక వారిపై నిందలు మోపుతారు. | |
| 33. బైబిలు క్యాలెండరుననుసరించి బైబిలు పండుగలను చేసారు. | అ॥కార్య 12:3,4 | 33. వీరికి పండుగలు లేవంట, డిశెంబర్ 31 వాచ్‌నైట్ సర్వీస్ సాతానుది మాత్రంచేస్తారు. | |
| 34. అపోస్తలులు భాషలు మాట్లాడితే ఇతరులకు అర్థం అయినవి. అపోస్తలుడైన సౌలు అద్దెయింట్లో ఉన్నాడు (అ॥కార్య 28:30) నిలువరమైన పట్టణం లేనివారు. | అ॥కార్య 2:6,7,11 | 34. వీరి భాషలు ఎవరికీ అర్ధంకావు వీరి ఆత్మ వారి ఆత్మ అయితే కదా!వీరు స్వంత ఇండ్లు, స్థలాలు అన్నిరకాల సదుపాయములు సేవపేరుతో సంపాదించి విశ్వాసం అంటూ ప్రజలను మోసగిస్తున్నారు | |
| 35. అపోస్తలులు బోధించుచుండగా చేతులుంచగా పరిశుద్ధాత్మ పొందారు. | అ॥కార్య 8:17,18, 10:44 | 35. వీరి డ్రమ్ము స్పీడుగా కొట్టి పాట చాలా వేగంగా పాడుతూ పరిశుద్ధాత్మను పొందమంటారు. | |
| 36. మెస్సీయ, అపోస్తలులు ప్రజలమధ్య బహిరంగంగా బోధించారు.(యోహాను 18:20,21) | | 36. వీరు తమ మిషన్ కాంపౌండ్స్‌లో తప్ప ధైర్యంగా ప్రజలముందు బోధించలేరు. | |
| 37. అపోస్తలుడైన సౌలు, తనను విమర్శించువారికి సమాధానం చెప్పాడు. (1కొరింథీ 9:3) | | 37. వీరు వీరిని విమర్శించువారికి సమాధానం చెప్పలేరు. అందుకే వేరై గుహలలో ఉంటారు. | |
| 38. అపోస్తలులు, మెస్సీయ నిందలు భరించారు. నిందించువారికొరకు ప్రార్థించారు. | | 38. వీరే నిందలు మోపుతున్నారు. సత్యము చెప్పే వారిని దూషిస్తున్నారు | |
| 39. ఒకే ఒక్క సువార్తను ప్రకటించారు. వేరొక సువార్త అంటే (గలతీ 1:8) కుదరదన్నారు. | | 39. విడుదల సువార్త–అంటూ ఇతరులను తృణీకరిస్తున్నారు | |
| 40. మీసములు, గడ్డములు కలిగివున్నారు | | 40. మీసములు గడ్డములు తీసివేసి స్త్రీ వేషం ధరించారు | |
| 41. యషువ మెస్సీయ నామమును ప్రచురించారు. అదే నామంలో బాప్తీస్మం | | 41. యేసు, జీసస్, ఈసా అంటూ భాష భాషకు మారే పేర్లను ప్రచురిస్తున్నారు | |
| 42. ఆయన నామము (యషువ) ఆయన తండ్రి నామము (యావె) తెలిసినవారు. | | 42. వీళ్ళకు అసలు ఆయన నామము, ఆయన తండ్రి నామము తెలియదు. | |
| 43. ఎలోహీం ఆజ్ఞలు గైకొనుచూ యషువను గూర్చిన విశ్వాసము గైకొను పరిశుద్ధులు, | ప్రకటన 14:12 | 43. ఆజ్ఞలు వీరికి లేవు, యషువను గూర్చిన విశ్వాసము అసలే లేదు. స్వనీతిపరులు, ఓర్వలేనివారు | |
| 44. యషువయే మెస్సీయ అని బోధించారు. | | 44. యషువ మెస్సీయ కాదని బోధించారు.. | |

ఇవి కేవలం కొన్ని ముఖ్యమైన ఉదాహరణలు మాత్రమే. వీటి ద్వారా నిజమైన వారెవరో దొంగలు ఎవరో మనం చాలా తేలికగా గుర్తించవచ్చును. ఈ కడవరి దినములలో వాక్యం ద్వారా అందరినీ పరిశీలించాలి. వాక్యమే మనకు గీటురాయి గనుక అందరినీ మనం ఆ గీటురాయి ద్వారా పరిశీలించి తెలుసుకోవచ్చును.

ప్రతీ ఆత్మను నమ్మవద్దని (1యోహాను 4:1), సమస్తమును పరిశీలించి మేలైనదానిని చేపట్టమని (1థెస్స 5:21) మార్గములలో నిలిచి మేలుకలుగు మార్గమేదో విచారించవలసి యున్నదని (యిర్మీయా 6:16) లేఖనములను పరిశోధించవలసియున్నదని (అ॥కార్య 17:11) లేఖనాలలో మనకు తెలియపర్చబడింది. గనుక, కడవరిదినములలోని ఈ అబద్దికుల వేషధారణ వలన మోసపరచు ఆత్మలయందును, దయ్యముల బోధయందును లక్ష్యముంచి విశ్వాసభ్రష్టులు కారాదు.

**ప్రియవిశ్వాసులైన మీరు యిట్టి దుర్బోధకుల సహవాసములనుండి బయటకు వచ్చి సత్యమును అంగీకరించి స్వతంత్రులై పరలోక రాజ్య వారసులు కావలసియున్నది.**

# సత్యమును కప్పివేయకండి అగ్నిలో కుక్కివేయబడతారు

- బ్రదర్. సి. హెచ్ చంద్రశేఖర్

**దుర్నీతిచేత సత్యమును అడ్డగించు మనుష్యుల యొక్క సమస్త భక్తిహీనత మీదను దుర్నీతి మీదను ఎలోహీం కోపము పరలోకము నుండి బయలుపరచబడుచున్నది.** ..........................రోమా 1:18 పరిశుద్ధ గ్రంథమును చేతపట్టుకొని దానిలోని సత్యమును గ్రహించక, పరిపూర్ణమూన వాక్యభావమును తెలుసుకొనకుండా, తెలిసి తెలియని అర్థములతో సత్యమును అడ్డగించి అసత్యమైనదానిని సర్వసత్యముగాను యెంచి వారికి అనుకూలముగా వక్రీకరిస్తూ విశ్వాసులకు బోధిస్తున్నారు. విశ్వాసులమైన మనము వీరిని, వీరి బోధలను వాక్యమనే గీటురాయి ద్వారా మనం వీరి నకిలీతనమును పసికట్టాలి. ఎందుకంటే సత్యమైనది దూరముగాను బహులోతుగాను ఉన్నది. దాని పరిశీలన చేయగలవాడెవడు (ప్రసంగి 7:24) అని వ్రాయబడియున్నది. మనము దూరముగా, బహులోతుగా వున్న పరమతండ్రి సత్యమును పరిశీలన చేయాలి, మనలను మనం రక్షించుకోవాలి. గ్రుడ్డివానికి గ్రుడ్డివాడు త్రోవచూపినయెడల ఇద్దరు కలిసి గుంటలో పడును.కనుక అసత్యమును విని అసత్యమునే సత్యమని తలంచిన యెడల వినినవారు, చెప్పినవారు ఇద్దరు కలిసి అగ్నిగుండములో పడతారు. వ్యర్థమైన ఆరాధన చేయడం వలన శిక్ష తప్ప ప్రతిఫలం ఉండదు.

**ఈ జనులు తమ పెదవులతో నన్ను ఘనపరచుదురు గాని వారి హృదయము నాకు దూరముగా ఉన్నది; మనుష్యులు కల్పించిన పద్ధతులు యావె ఉపదేశములని బోధించుచు వారు నన్ను వ్యర్థముగా ఆరాధించుచున్నారు.** ........................................................................మత్తయి 15:9

సత్యమును అడ్డగించువారు మనుష్యులు కల్పించిన పద్ధతులను ఆచరింపజేస్తూ అవి పరమతండ్రి ఏర్పాటుచేసిన పద్ధతులని బోధించుచున్నారు. వీరిది అంతా వ్యర్థమైన ఆరాధన. వీరు వాక్యజ్ఞానములేనివారు. పరిశుద్ధ గ్రంథమునందు లేని ఆరాధనను మనుష్యులు ప్రవేశపెట్టిన ఆదివారపు ఆరాధనను సృష్టికర్తపెట్టిన పద్ధతి అని బోధిస్తున్నారు. వీరు సత్యమును ఎరుగనివారైనను వీరికి అనుకూలమైన అసత్యమును విడువలేక సత్యమును అడ్డగిస్తూ పరమతండ్రి, సర్వలోకరక్షకుడు ఏర్పాటుచేసిన విశ్రాంతిదినమును గైకొనకుండా అది కేవలం ఛాయ అని చేతకాని వాదన చేస్తున్నారు. సరియైన అవగాహన లేకుండా తెలిసీ తెలియని విషయములు చెప్పి అనేకమందిని సత్యమార్గమునకు దూరముచేస్తూ అగ్నిగుండానికి నడుస్తూ, నడిపిస్తున్నారు. క్రిస్మస్, జనవరి1, గుడ్‌ఫ్రైడే, ఈస్టర్, త్రిత్వము తప్పు అని బోధించే గుంపునకు ఆదివారం ఆరాధన, యేసునామం తప్పు అని తెలియడంలేదా? ఈ గుంపును గూర్చి జాగ్రత్తపడండి. ఇది యవ్వనస్తులను వశపరచుకొని అసత్యంలో నడిపే గుంపు అందుకే **"ఎవడైనను చక్కని మాటలచేత మిమ్మును మోసపరచకుండునట్లు ఈ సంగతి చెప్పుచున్నాను"** కొలస్సీ 2:4. లాలన మాటలు చెప్పి ఆకర్షించి అగ్నికి నడిపిస్తున్నారు. వీళ్ళు కొన్ని వాక్యములను తీసుకొని సందర్భము తెలియకుండా దాని నిజఅర్థమును విశ్లేషించకుండా చూపిస్తారు. **మీ పండుగ దినములను నేను అసహ్యించుకొనుచున్నాను. వాటిని నీచముగా ఎంచుచున్నాను.** ఆమోసు 5:21. ఈ వాక్యమును చూపి పండుగలు లేవు అని వాదిస్తారు. మరి **నీ పండుగలనాచరింపుము** అని నహూము 1:15లో ఉంది అది అవసరంలేదా? పండుగలను కేవలం **ఆయన చెప్పిన పండుగలను ఆచరించకపోతే అన్యులను సహితము తెగుళ్ళతో మొత్తెదనని జెకర్యా 14:18లో వ్రాయబడియున్నది.** ఈ వాక్యం అవసరంలేదా?మీకు అనుకూలమైన వాక్యములే చూపిస్తారు. కేవలం మీ పితరుల ఆచారము కొరకు పరమతండ్రి వాక్యాన్ని మీకు మీ అసత్యబోధకు వాడుకుంటున్నారు. పండుగలను ఎందుకు ఆచరించమని పరమతండ్రి ఇచ్చారు? ఎందుకు అసహ్యమని చెప్పారో వివరం తెలియనివారై మీకు తెలియనిదానిని ఆరాధించువారుగా మీరు ఉన్నారు. సత్యముతోను ఆత్మతోను ఆరాధించుట తెలియని మీకు ఆత్మ విషయములు ఆత్మ మర్మములు ఎలా తెలుస్తాయి?

### క్రొత్త నిబంధనలో మెస్సీయ పండుగలను ఆచరించెను:

1. 12సంవత్సరాల వయస్సులో పస్కా పండుగను ఆచరించుటకు యషువ మెస్సీయ యరూషలేమునకు వెళ్ళెను ......................................................................లూకా 2:41
2. యూదుల పస్కా పండుగ సమీపింపగా యషువ యరూషలేమునకు వెళ్ళి......యోహాను 2:13, 6:4
3. పర్ణశాలల పండుగను మెస్సీయ ఆచరించెను................................. యోహాను 7:2,14
4. పండుగ మహాదినములో యషువ బోధించెను...............................యోహాను 7:37
5. పులియని రొట్టెల పండుగను శిష్యులతో కూడా ఆచరించెను..................లూకా 22:7

### అపోస్తలులు కూడా పండుగలను ఆచరించెను:

1. పెంతెకోస్తు పండుగను ఆచరించిరి........................................ అ॥కార్య 2:1
2. పులియని రొట్టెల పండుగ, పస్కా పండుగ జరిగెను.........................అ॥కార్య 12:2-4
3. పులియని రొట్టెల పండుగ ఆచరించెను......................................అ॥కార్య 20:6
4. పెంతెకోస్తు పండుగ ఆచరించుటకు త్వరపడెను............................ అ॥కార్య 20:16
5. పెంతెకోస్తు పండుగన ఆచరించుటకు నిలిచియుండెను.........................1కొరింథీ 16:9
6. పాప ప్రాయశిత్తార్థ ఉపవాసదినమును ఆచరించెను.......................... అ॥కార్య 27:9

పండుగలను అన్నింటిని మెస్సీయ, ఆయన శిష్యులు అందరూ ఆచరించినారు. ఇప్పుడు దొంగ అపోస్తలులు అన్ని పండుగలు కొట్టివేయబడినవని బోధిస్తున్నారు. మీ బోధ మీకు అర్థం అవుచున్నదా? ఆయన శిష్యులు, సమాజము, పండుగలను ఆచరిస్తే మీరు వద్దు అంటున్నారు. ఆయన ఆచరించమని చేసి చూపించి వ్రాస్తే మీరు ఆయన మాటలకే వ్యతిరేకంగా బోధిస్తున్నారు. గ్రహించండి మీ అసత్యబోధను సమాధిచేసి ఆయన చెప్పినట్లు చేయండి.......................................................................................లూకా 6:46

కొలస్సీ 2:16 వాక్యం తీసుకొని వాదిస్తుంటారు కాని దాని అర్థం తెలియదు, ఆ వాక్యము యొక్క అసలైన అనువాదములో గల భావము తెలియదు.

**కాబట్టి అన్నపానముల విషయములోనైనను, పండుగ నెలపొడుపు విశ్రాంతిదినము అనువాటి విషయములోనైనను మీకు తీర్పు తీర్చనెవనికిని అవకాశమియ్యకుడి.** ఇవి రాబోవువాటి ఛాయయేగాని నిజస్వరూపము మెస్సీయలో ఉన్నది. ఈ వాక్యము యొక్క అర్థము తెలియక...అన్నపానములు అంటే పవిత్ర-అపవిత్ర భేదము ఎంచకుండా అన్నీ తినవచ్చు అని వాదిస్తున్నారు. పందిమాంసము సహితము తినవచ్చును, ఏదియు కూడా అపవిత్రము కాదు అన్నీ పవిత్రములే అని వాదిస్తున్నారు. మరి మీరు మెక్కేటప్పుడు అన్నింటిని తినకుండా కొన్ని వదిలేసి ముందే వేరుచేసి ఎందుకు తింటున్నారు. కోడిలో ఉండే ప్రేగులు, లోపల ఉండే కొన్ని అవయవములు అన్నీ ముందే ఎందుకు పడవేస్తున్నారు? వాటిని కూడా తినవచ్చును కదా ప్రార్థన చేసుకుని తినవచ్చుకదా! అన్నీ పవిత్రములే అపవిత్రమైనది ఏదీ లేదండి అని సాతానుగాడు ఇలాగే చెబుతాడు (ఆదికాండము 3:1) పనికిమాలిన వాటిని తినేవారు పనికి మాలిన మాటలే చెబుతారు కాని వాక్యం ప్రభోదిస్తుంది.

**--ప్రత్యేకంగా ఉండుడి : అపవిత్రమైనదానిని ముట్టకూడదని సర్వాధికారి చెప్పుచున్నాడు.** 2కొరింథీ 6:18 సాతాను ఆత్మ కలిగినవారు అన్నిటిని సమానముగానే ఎంచుతారు. మీరు వాగ్దానములేని గుంపు కాబట్టి పూర్తి అపవిత్రతోనున్నను పవిత్రులే అని అపోహపడుచున్నారు. **ప్రియులారా, మనకు ఈ వాగ్దానములు ఉన్నవి గనుక ఎలోహీం భయముతో పరిశుద్ధతను సంపూర్తిచేసికొనుచు, శరీరమునకును ఆత్మకును కలిగిన సమస్త కల్మషమునుండి మనలను పవిత్రులనుగా చేసికొందుము.** 2కొరింథీ 7:1 దయ్యపు ఆత్మ కలిగినవారు పరమతండ్రి వాక్యమును అంగీకరించరు. మీకు సమయము తక్కువ కనుక సమయంలో ఎక్కువ మందిని మీతో కూడా నాశన మార్గమునకు తీసుకొనిపోడానికి లోకమంతట సంచారము చేస్తున్నారు. (ప్రకటన 12:12, యోబు 2:2) అన్నీ తినవచ్చును అని బోధించి తినేవారలారా మా యొద్దకు రండి మీకు అన్నీ తినిపించి సంతోషింపచేస్తాము.

**పండుగ విశ్రాంతి దినముల విషయంలో: విశ్రాంతిదినము మనుష్యుడు ప్రవేశపెట్టినది కాదు. ఆరు దినములలో భూమి, ఆకాశము సమస్తమును చేసి ఏడవదినమును విశ్రాంతిగా పరిశుద్ధ పరిచి ఆశీర్వదించిన తండ్రి సృష్టికర్త. ఆరుదినములలో చేసిన భూమి ఆకాశము సమస్తమును మానవులు అందురు నేటికి నిలిచే ఉన్నలాగున ఏడవదినమున చేసిన విశ్రాంతి దిన ఆరాధన కూడా సృష్టి పర్యంతరము నిలిచి ఉంటుంది.**(ఆదికాండము 2:1-3, మత్తయి 24:20)

విశ్రాంతిదినము కొట్టివేయబడినదని ఎక్కడ పరిశుద్ధ గ్రంథమునందు వ్రాయబడలేదు. అది కొట్టివేయబడినది అని మీరు ఏడుస్తున్న ఏడుపుగాని విశ్రాంతిదినము నిలిచేయున్నది. విశ్రాంతిదినమును సరిగా ఆచరించకుండా మీరిపోయినట్లయితే మీపై తీర్పు తీర్చబడుతుంది. కనుక అన్నపానముల విషయములో పవిత్ర అపవిత్రతను ఎంచి అపవిత్రమైనదానిని ముట్టకుండా, విశ్రాంతి నెలపొడుపు దినములను ఉల్లంఘించకుండా ఎవ్వరు మిమ్మును తప్పుపట్టలేని విధంగా ఎవరికిని అవకాశం ఇవ్వకుండా జాగ్రత్తపడండి అని చెబుతున్న వాక్యాన్ని మీరు వక్రీకరించి మీ చెత్త మానవ పద్ధతిగల ఆరాధన దినమును సత్యము అని చెప్పుకొని బ్రతకడానికి మీరు పరిశుద్ధాత్మ ద్వారా వ్రాయబడిన వాక్యమును తప్పు అని చెప్పుకొని మిమ్మును మీరు మోసం చేసుకుంటున్నారు. ఎదుటివారిని మోసగిస్తున్నారు.

**మోసపోకుడి, ఎలోహీం వెక్కిరింపబడడు మనుష్యుడు ఏది విత్తునో ఆ పంటనే కోయును.....** గలతీ 6:7

**ఇవి రాబోవు వాటి ఛాయ:** గొఱ్ఱెపిల్ల వివాహవిందునకు పవిత్ర అన్నపానములు ఒక ఛాయ, పరలోక పండుగకు పరిశుద్ధమైన వాక్యంలోని పండుగలు ఒక ఛాయ.పరలోక సంబంధమైన ఆనందస్తుతి స్తోత్ర పరిశుద్ధ ఆరాధనకు పరిశుద్ధ ఆజ్ఞయైన విశ్రాంతిదిన ఆరాధన ఒక ఛాయ. ఈ ఛాయలో నుండక వాటిని అనుసరించనివారు నిజస్వరూపమైన పరలోక అధికారి కృపాసన్నిధి మహిమ సింహాసనా ఛాయలో ఉండరు ఎందుకంటే **నిషిద్ధమైనదేదైనను, అసహ్యమైనదానిని జరిగించువాడైనను దానిలోకి ప్రవేశింపనే ప్రవేశింపడు** (ప్రకటన 21:27) నిషిద్ధమైనవి అంటే బోధలలో నిషిద్ధమైనవి ఉన్నవి తిండ్లలో నిషిద్ధమైనవి ఉన్నవి. అయితే పేతురు వద్దు సర్వాధికారి, నిషిద్ధమైనది, అపవిత్రమైనది ఏదైనను నేనెప్పుడును తినలేదని చెప్పగా, అ॥కార్య 10:14. ఇక్కడ పేతురు తిండి విషయములో సాక్ష్యం వ్రాయబడినది. అపవిత్ర, నిషిద్ధమైనదానిని పేతురు గుర్తించాడు. పేతురు అన్యజనులను పరమతండ్రి పరిశుద్ధపరిచాడని తరువాత గ్రహించి చతుష్పాద జంతువులను, ప్రాకు పురుగులను కాదని మర్మమును గ్రహించాడు. అ॥కార్య 10:34,35. అన్నీ తినేవారికి అన్నీ త్రాగేవారికి ఈ వాక్యములు అర్థం కావు.

అన్నింటిని తినేటప్పుడు నీళ్ళనే త్రాగకుండా అన్ని రకముల పానములు సేవిస్తున్నారా మీరు? ఏది తిన్నా ఏది త్రాగినా మీరు అపవిత్రులు కారు కదా! అయితే మీరు రహస్యంగా మత్తు పానీయములను కూడా త్రాగుచునే ఉంటున్నారేమో మీ బోధలను బట్టి మీ క్రియలను చెప్పవచ్చు. **"చెట్టు మంచిదని, ఎంచి దాని పండును మంచిదేనని ఎంచుడి. చెట్టు చెడ్డదని యెంచి దాని పండును చెడ్డదేనని యెంచుడి. చెట్టు దాని పండువలన తెలియబడును. సర్పసంతానమా, మీరు చెడ్డవారైయుండి ఏలాగు మంచిమాటలు పలుకగలరు"** మత్తయి 12:33,34. మీ మాటలు వాక్యమునకు సరిపోయినవి కావు అవి మంచి మాటలు కావు. హెబ్రీ 3:8-19 వరకు మరియు 4:1-13 వరకు. పరిశుద్ధమైన విశ్రాంతి దినమును గూర్చి వ్రాయబడియుంటే అది పరలోకపు విశ్రాంతి అని అన్య అర్థములు మీరు చెప్పుచున్నారు. విశ్రాంతి ఎప్పుడు విశ్వాసి మరణించిన తరువాత కాని మీరు ఇప్పుడే విశ్రాంతిలో ఉన్నాము అని విశ్రాంతి లేకుండా ఏడుస్తున్నారు. పరలోకము ప్రవేశించిన వారు ఆయనను సేవిస్తారని వాక్యం చెబుతుంటే విశ్రాంతి దినమును పరలోకపు విశ్రాంతి అని తప్పించుకొనుటకు ప్రయత్నిస్తున్నారు. ఇక్కడ ఆయన నియమించిన విశ్రాంతి దినమును పాటించకపోతే అక్కడ అగ్నిగుండంలో మీకు అవిశ్రాంతి గుర్తుంచుకొనండి. **"అందువలన వారు ఎలోహీం సింహాసనము ఎదుట ఉండి రాత్రింబవళ్ళు ఆయన ఆలయంలో ఆయనను సేవించుచున్నారు."** ప్రకటన 7:15 భూలోకంలో ఉండి నేను విశ్రాంతిలో ఉన్నను అని మీరు తప్పుడు బోధలు చేయకండి. వాక్యం విశ్రాంతిదినమైన యేడవదినమును గూర్చి చెపుతుంటే అది మీకు పరలోక విశ్రాంతా? మీరు ఆయన వాక్యం కంటే గొప్పవారా? ఆయన వాక్యానికి వ్యతిరేకంగా వాగకండి **ఆయన దహించు అగ్నియై యున్నాడు** హెబ్రీ 12:29. భయములేని బోధలు చేయకండి. మీరిచ్చే రొట్టె-ద్రాక్షారసము కూడా వాక్యవ్యతిరేకమే.

హెబ్రీ 4:4 **"యేడవ దినమును గూర్చి ఆయన యొకచోట చెప్పియున్నాడు."** అది విశ్రాంతి దినమును గూర్చిన వాక్యమని గుర్తించండి. మీరు మారుమనస్సు పొందమని బోధలు చేయడం కాదు ముందు మీరు మారుమనస్సు పొంది ఆయన నిజమైన యదార్థమైన, పరిశుద్ధమైన యషువ మెస్సీయ నామంలో బాప్తీస్మం పొందండి. అప్పుడు మీ కన్నులు తెరవబడతాయి. అప్పుడే ఈ యుగ సంబంధమైన దయ్యము మిమ్మును విడచిపోతుంది (2కొరింథీ 4:4) అంతవరకు మీ ఆత్మ నేత్రములకు ఆయన సత్యము కనిపించదు. మహావేశ్య ప్రవేశపెట్టిన సిద్ధాంతములలో మొట్టమొదటిదైన ఆదివారపు ఆరాధన తప్పు అని కనిపించదు. ఆయన సాక్ష్యమునే మీరు భూమిమీద లేకుండా చేయాలని ప్రయాసపడుచున్నారా? అది మీ వలన జరగనిది.

**యావె మాట వినక ఆయన ధర్మశాస్త్రమును బట్టియు కట్టడలను బట్టియు ఆయన తనకు సాక్ష్యార్థముగా ఇచ్చిన ఆజ్ఞను బట్టియు నడవక మీరు ధూపము వేయుచు (ప్రార్థన చేయుచు) యావెకు విరోధముగా పాపము చేసితిరి.** (యిర్మీయా 44:23) పరిశుద్ధాత్మను గూర్చి మీరు ఎక్కువగా మాట్లాడతారు. మీకు నిజంగా పరిశుద్ధాత్మ ఉంటే ఆయన నిజమైన రక్షణ నామమునే మీరు అంగీకరించియుందురు కాని ఆయన పరిశుద్ధమైన నామమునకు వ్యతిరేకులై ఆయనపై మీరు తిరగబడరు పరిశుద్ధాత్మ అందరికి అనుగ్రహింపబడలేదు. **"మేమును, ఎలోహీం తనకు విధేయులైన వారికి అనుగ్రహించిన పరిశుద్ధాత్మయు, ఈ సంగతులకు సాక్షులమై యున్నామని చెప్పిరి."** అ॥కార్య 5:32. కనుక ఆయనకు విధేయులైన వారికే పరిశుద్ధాత్మ అనుగ్రహింపబడుచున్నది. మీ వాదనలను ఎదిరించు వాక్యమును చెబితే అది క్రొత్తనిబంధనలో చూపించు అని అంటారు, మీరు అన్ని వాక్యములు క్రొత్త నిబంధనలోనివే చూపించగలరా? అపోస్తలుడైన సౌలు ఏమి బోధించాడో మీకు తెలియదు. **"ప్రవక్తలును మోషేయు ముందుగా చెప్పినవి కాక మరి ఏమియు చెప్పక, అల్పులకును ఘనులకును సాక్ష్యమిచ్చుచుంటిని."** అ॥కార్య 26:23 ఇది సౌలుగారి సాక్ష్యము మీ సాక్ష్యము ఏమిటి? మీరు సౌలు కంటే గొప్పవారా? చెప్పండి. నటనతో విశ్వాసులను ఆకర్షించవద్దు. సత్యవాక్యము ద్వారా ఆయన వద్దకు చేర్చండి. పేతురు దేని విషయమై రేపుచున్నాడో మీకు తెలుసా మీరు వాక్యం చదువుచున్నారా? లేక ఎవరు ఎక్కడికి వెళ్ళుచున్నారు, ఎవరు ఏమి చేస్తున్నారు. అని ఎంక్వైరీలు చేస్తున్నారా? **"ప్రియులారా, యీ రెండవ పత్రిక మీకిప్పుడు వ్రాయుచున్నాను పరిశుద్ధ ప్రవక్తల చేత పూర్వమందు పలుకబడిన మాటలను, సర్వాధికారియైన రక్షకుడు మీ అపోస్తలుల ద్వారా ఇచ్చిన ఆజ్ఞను మీరు జ్ఞాపకము చేసికొనవలెనను విషయము మీకు జ్ఞాపకము చేసి నిర్మలమైన మీ మనస్సులను రేపుచున్నాను."** 2పేతురు 3:1. మీకైతే పూర్వమందు పరిశుద్ధ ప్రవక్తల మాటలంటే మీకు అసహ్యము. దేనిని అసహ్యించుకొనవలెనో మీకు తెలియదు. మీరు సత్యాన్ని అసహ్యించుకొని అసత్యమును హత్తుకొంటున్నారు. యవ్వనస్తులను ప్రోగుచేసుకొని ఊరు ఊరు తిరగడం కాదు ముందు సత్యవంతుని వైపు తిరగండి. ఆయన వాక్యంవైపు తిరగండి, ఆయనకు వీపు త్రిప్పకండి. **"వారి వీపులు యావె ఆలయము తట్టును వారి ముఖములు తూర్పు తట్టును తిరిగి యుండెను"** యెహెజ్కేలు 8:16. ఏకత్వము ఒక్కటే మీకు తెలిసిన సత్యం, అది మీకే కాదు దయ్యములకు కూడా తెలుసు చదవండి యాకోబు 2:19 మీదే అపోస్తలుల బోధ అని, అన్ని వాక్యానుసారముగా జరిగిస్తున్నామని చెప్పుకొంటున్నారు కేవలం అది పచ్చి అబద్ధం ఎందుకంటే అపోస్తలులు బోధించిన నామము వేరు మీరు బోధిస్తున్న నామము వేరు వాళ్ళు యషువ మెస్సీయ నామమును ప్రకటించినారు మీరు మనుష్యులు కల్పించిపెట్టిన యేసుక్రీస్తు నామమును ప్రకటిస్తున్నారు. వాళ్ళు ఎక్కడకు వెళ్ళినా సబ్బాతు విశ్రాంతిదినమందు సమాజ మందిరములోనికి వెళ్ళి మెస్సీయ గురించి లేఖనములను విప్పి తర్కించి మనుష్యకుమారునిగా వచ్చినవాడు యషువ మెస్సీయ అని ఒప్పించేవారు. మీరు కాన్‌స్టంటైన్ పోపు రోమన్ కథోలిక్ ప్రవేశపెట్టిన ఆదివారపు ఆరాధనను చేసి వాక్య విరుద్ధంగా ప్రవర్తించుచున్నారు. అపోస్తలుల బోధవేరు. మీరు అందరిలా లోకమర్యాద చొప్పున చేస్తున్న బోధలు వేరు వారు యరూషలేములోను, యూదయ, సమరయ, కిలికియ, సిరియ, ఎఫెస్సు, కొరింథి, గలతి, థెస్సలోనిక... మొదలగు అన్ని ప్రాంతములలో యషువ మెస్సీయ నామమునే ప్రకటించినారు. మీరు హైదరాబాదునుండి అంతర్వేది వరకు యేసునామమునే ప్రకటిస్తున్నారు. వారు నిజముగా యషువ మెస్సీయ నామమును తప్ప వేరే ఏ నామమును ప్రకటించలేదు. యేసుక్రీస్తు నామమును ప్రకటించలేదు. మీరు యేసుక్రీస్తు నామమును తప్ప ఆయన నిజమైన నామమును ధైర్యంగా ప్రకటించలేరు. మీకు అంత దమ్ములేదు. నిజముగా యషువ మెస్సీయ నామమును అంగీకరించనివాడు ఆయన వాడు కాడు. ఇప్పుడు మీరంతా శాపగ్రస్తమైన బోధలు చేస్తున్నారు.

**"మేము మీకు ప్రకటించిన సువార్త గాక మరియొక సువార్త మేమైనను పరలోకమునుండి వచ్చిన యొక దూతయైనను మీకు ప్రకటించిన యెడల అతడు శాపగ్రస్తుడవునుగాక. మేమిదివరకు చెప్పిన ప్రకారమిప్పుడును మరల చెప్పుచున్నాము. మీరు అంగీకరించిన సువార్త గాక మరియొకటి యెవడైనను మీకు ప్రకటించినయెడల వాడు శాపగ్రస్తుడవును గాక"** గలతీ 1:8,9. కనుక మీరు ఏగ్రస్తమైన బోధను ప్రకటిస్తున్నారో తెలుసుకొనుడి. బహుబలముగా మెస్సీయ నామములో ప్రార్థించుడి. సత్యమును బయలుపరచమని మొఱ్ఱపెట్టండి. సత్యమును తెలుసుకొనండి. అసత్యములోనికి అందరిని త్రిప్పుటకన్న సత్యములోనికి సగం మందిని త్రిప్పితే చాలు ఎంతో మేలు. **"మీరు నా నామము నిమిత్తము అందరిచేత ద్వేషించబడుదురు, అంతమువరకును**

**సహించినవాడు రక్షింపబడును."** మత్తయి 10:22. యషువ మెస్సీయ నామము అంటే ఎవరూ అంగీకరించడం లేదు. క్రొత్త బోధ క్రొత్త మతం అనుకుంటున్నారు. కాని ఇదే అసలైన నిజమైన నామము అని ఆయన తన నోటితో చెప్పిన నామమని గ్రహించండి. తన పరిశుద్ధ నామమును బట్టి ద్వేషిస్తారు గాని ప్రేమించరు. సత్యము కంటే అసత్యమే ఈ లోకంలో బలమైనదని మీలాంటి కఠిన హృదయములను బట్టి తెలియుచున్నది. సత్యాన్ని మరుగుపరచాలనీ ప్రయత్నించవద్దు. అసత్యాన్ని అధిగమించి బయటకు రావడానికి ప్రయత్నించుడి. లోకము మీ వంటిదే కనుక అది మీ సాక్ష్యమును నమ్ముతుంది. కాని హృదయాంతరంగములను పరిశోధించు పరమతండ్రి మీ సాక్ష్యమును అంగీకరించడు. అసత్యపు బోధలను వీడి సత్యసంబంధులుగా ఆయన స్వరం వినే గొఱ్ఱెలుగా ఉండమని పిలుస్తున్నాడు ఆలోచించండి పరలోక రాజ్యం కావాలా? లేక అగ్నిగుండం కావాలా? సత్యమును బహిర్గతం చేయండి ధైర్యము తెచ్చుకొనండి ఆయనకు తప్ప ఎవరికి భయపడవలసిన అవసరం లేదు. ఈ లోకం ఎవరికి శాశ్వతం కాదు. ఏదీ మన వెంటరాదు మన సత్యనీతి ప్రవర్తన తప్ప. మీరే నిర్ణయించుకొనండి. సత్యమును కప్పివేసి అగ్నిలోనికి కుక్కివేయబడతారో లేక సత్యమును అనుసరించి సమాధాన రాజ్యం చేరతారో తేల్చుకొనండి.

# యూవెను స్తుతించుడి

- బ్రదర్. పి. రాజు

"ఎలోహీం ఒక్కడే, విశ్వాసమొక్కటే, బాప్తీస్మమొక్కటే. అందరికీ తండ్రియైన ఎలోహీం ఒక్కడే. ఆయన అందరికి పైగా ఉన్నవాడై అందరిలోనూ వ్యాపించి అందరిలో ఉన్నాడు" అని పరిశుద్ధ గ్రంథం సెలవిచ్చుచున్నది. ఆయన ఒక్కడై యున్నలాగున ఆయన యందు విశ్వాసముంచువారందరూ ఏకాత్మ, ఏకహృదయం గలవారై ఉండాలి. మొదటి శతాబ్దంలో విశ్వాసులందరూ ఏకాత్మ, ఏకహృదయం గలవారై యుండిరి. అయితే ప్రస్తుత పరిస్థితి అందుకు భిన్నంగా ఉన్నది. దీనికి కారణం స్వార్థఫలాపేక్ష గల కొందరు వ్యక్తులు విశ్వాసులలో చొరబడి వారిని చీల్చి, వాక్యవిరుద్ధమైన కట్టుబాట్లు, సిద్ధాంతాలనే గొలుసులతో విశ్వాసులను బంధించి తమ సొంత దొడ్డి (సంఘం)లో కట్టేస్తున్నారు. వాక్యంలో ఒక్కో మాటను తీసుకొని ఒక్కో సంస్థను స్థాపించారు. ఉదాహరణకు బాప్తీస్మం అనే మాట పట్టుకొని బాప్టిస్ట్ చర్చ్, పెంతెకోస్తు అనే మాట పట్టుకొని పెంతెకోస్తు సంఘం మరలా దీనిలో న్యూ పెంతెకోస్తు, కల్వరి పెంతెకోస్తు, సీయోను పెంతెకోస్తు అంటూ రకరకాలున్నాయి. ఇవన్నీ మెస్సీయ పేరు పెట్టుకొని వ్యాపారం చేసే వ్యాపార సంస్థలే గాని వాక్య సంబంధమైన సంఘాలు కావు. ఆయన తన స్వరక్తమిచ్చి విమోచించిన సంఘం కాదు. యెషయా 4:1. లేఖనాన్ని చదివినట్లయితే ఈ విషయం మనకు స్పష్టమవుతుంది. ఈ మెస్సీయ పేరు పెట్టుకొని పబ్బం గడుపుకుంటున్న వ్యాపార సంస్థలలో ఒక సంస్థ క్రీస్తు సంఘం (Church of Christ) వీరి సంఘాలలో వాయిద్యాలు వాయించరు. కారణం అడిగితే ఆమోసు 6:5 వచనాన్ని చూపిస్తారు. అదేమిటంటే **"స్వరమండలముతో కలిసి పిచ్చి పాటలు పాడుచు, దావీదు వలెనే వాయించు వాద్యములను కల్పించుకొందురు."** ఈ లేఖనాన్ని మైక్రోస్కోపు పెట్టి చూచిన పాటలు పాడకూడదనిగాని సంగీత వాద్యములను వాడకూడదని ఎక్కడా చెప్పబడలేదు. కాని ఈ లేఖనాన్ని అపార్థం చేసుకొని తప్పుడు అభిప్రాయానికి వచ్చి వాయిద్యాలను వీరి సంఘాలలో నిషేధించారు. పాటలు మాత్రం పాడుచున్నారు. క్రీస్తు సంఘ సభ్యులే కాకుండా ప్రపంచ క్రైస్తవ జనాంగమంతా లేఖనాలను ప్రక్కకు పెట్టేసారు. ప్రతీ మతశాఖవారు తమకంటూ సొంత సిద్ధాంతాలు, స్వంత కట్టుబాట్లు ఏర్పరచుకొని వాటినే అమలుపరచుచున్నారు. ఉదాహరణకు సంవత్సరానికి ఒక్కమారే అదీ కూడా సర్వలోకపాపపరిహారం నిమిత్తం యషువ మెస్సీయ మరణించిన దినమైన మొదటి నెల అబీబ్/నీసాన్ 14వ తేదీ రాత్రి ఆచరించాల్సిన సంస్కారాన్ని (రొట్టె, ద్రాక్షారసం) ఒక సంస్థవారు వారినికి ఒకసారి, మరొక సంస్థ నెలకు ఒకసారి ఇలా వీళ్ళ సొంత యిష్టం ప్రకారం తీసుకుంటున్నారు. ఇలాంటి వారి గూర్చి మెస్సీయగారు ఎప్పుడో ప్రవచించారు. **"ఈ ప్రజలు పెదవులతో నన్ను ఘనపరచుదురు గాని వారిహృదయము నాకు దూరముగా ఉన్నది. వారు, మానవులు కల్పించిన పద్ధతులు ఎలోహీం ఉపదేశములను బోధించుచూ నన్ను వ్యర్థంగా ఆరాధించుదురు.** (మార్కు 7:7) పరిశుద్ధ గ్రంథమును మనం ఆదికాండము నుండి చూచినట్లయితే ఎలోహీం అయిన యావె మొత్తం సృష్టినంతటిని ఆరు దినములలోగా సృజించి ఏడవదినమున విశ్రమించాడు. ఎలోహీం ఏడవ దినమును ఆశీర్వదించి దానిని పరిశుద్ధపరిచాడు (ఆది 2:3). మనలను కూడ ఆరు దినములు పనిచేసి ఏడవ దినమున విశ్రమించమని ఆజ్ఞాపించాడు (నిర్గమ 20:8). పరమతండ్రియైన యావెను ఏ ఏ దినములలో పరిశుద్ధ సమాజముగా కూడుకొని ఆరాధించాలో లేవీయకాండం 23వ అధ్యాయంలో పేర్కొనబడ్డాయి. అదే విధంగా ఆయన చేత సృజించబడిన మానవులు. ఈ భూమిమీద బ్రతికినంత కాలము పాటించవలసిన ఆజ్ఞలు, కట్టడల, ఐదుకాండాలలో వివరించబడ్డాయి. మనము నిత్యజీవము పొందాలంటే ఆజ్ఞలను పాటించాలని, ఆజ్ఞాతిక్రమమే పాపమని, పాపం వల్ల వచ్చు జీతం మరణమని లేఖనాలు చెబుతున్నాయి. మనము ఎలోహీం యొక్క ఆజ్ఞలను కట్టడలను ఎల్లప్పుడూ హృదయంలో ఉంచుకోవాలని, ఇంట కూర్చుండినప్పుడు, త్రోవను నడచునప్పుడు, పండుకొనునప్పుడు, లేచినప్పుడును ఆయన ఆజ్ఞలను గురించి మాట్లాడుకోవాలని ఎలోహీంయైన యావె ఆజ్ఞాపించుచున్నాడు. (ద్వితీ 6:4-9). ఇన్ని అమూల్యమైన లేఖనాలన్నీ పరిశీలించి వాటి ప్రకారం చేయడం మానేసి ఎక్కడో ఆమోసు గ్రంథంలో లేఖనం పట్టుకొని దాన్ని తూ॥చ॥ తప్పకుండా పాటిస్తున్నారంటే వీరి భక్తికి నవ్వాలో ఏడ్వాలో తెలియడంలేదు. పోనీ ఆ లేఖనాన్ని అయినా సరిగ్గా అర్థం చేసుకున్నారా అదీ లేదు. ఆ లేఖనం సారాంశం ఏమిటంటే యూదా రాజైన ఉజ్జియా దినములలో ఇశ్రాయేలీయులు వారి ఎలోహీం అయిన యావెను వదలి విగ్రహాలను పూజించుచూ వాటికి బలులు అర్పించుచూ, విందులు, వినోదాలలో మునిగి తేలుతూ ఉన్నారు. స్వరములతో యావెను గూర్చిన స్తుతి కీర్తనలు చేయడం మాని పిచ్చి పాటలు పాడుచున్నారు. యావెను స్తుతించడానికి భక్తుడైన దావీదు ఎన్నో రకాల వాయిద్యాలను తయారుచేయించాడు. అటువంటి వాయిద్యాలను వీరు నోటికొచ్చిన పిచ్చిపాటలకు ఉపయోగించుచున్నారు. కాబట్టి ఇశ్రాయేలీయుల మీదికి కీడు రప్పిస్తానని ఎలోహీంయైన యావె ఆమోసు ప్రవక్త ద్వారా హెచ్చరించుచున్నాడు. అంతేగాని అసలు పాటలే పాడవద్దని, సంగీత వాద్యాలే వద్దని చెప్పలేదు. యావె హృదయానుసారుడును, ఇశ్రాయేలీయుల రాజైన దావీదు తన పూర్ణాత్మ, పూర్ణహృదయంతో, పూర్ణశక్తితో ఎలోహీంయైన యావెను సేవించాడు. ఆ భక్తి పారవశ్యంలో ఎన్నో కీర్తనలు ఆయన నోటి నుండి వెలువడ్డాయి. అంతేగాక యావె సన్నిధిని ఆయనను స్తుతించడానికి దావీదు గాయకులను వాద్యములను వాయించేవారిని నియమించాడు. ఈనాడు చర్చిలలో పాటలు, వాయిద్యాలకు ఆద్యుడు దావీదు ఈ క్రింది లేఖనాలను పరిశీలిస్తే ఈ విషయము స్పష్టమవుతున్నది. **అంతట దావీదు-మీరు మీ బంధువులగు పాటకులను పిలిచి, స్వరమండలములు, సితారాలు, తాళములలోనగు వాద్యవిశేషములతో గంభీర ధ్వని చేయుచూ సంతోషముతో స్వరములెత్తి పాడునట్లు ఏర్పాటు చేయుడని లేవీయుల అధిపతులకు ఆజ్ఞఇచ్చెను.** (1దిన 15:16) **ఇశ్రాయేలీయులందరును ఆర్భాటము చేయుచు, కొమ్ములు బూరలు ఊదుచు, తాళములు కొట్టుచు, స్వరమండలములు సితారాలు వాయించుచు యావె నిబంధన మందసమును తీసుకొని వచ్చిరి.** (1దిన 15:28) **వీరందరు ఆసాపునకును యెదూతూనునకును హేమానునకును రాజు చేసియున్న కట్టడ ప్రకారము యావె ఇంటిలో తాళములు స్వరమండలములు సితారాలు వాయించుచు గానము చేయుచు, తమ తండ్రి చేతి క్రింద ఎలోహీం మందిరపు సేవ జరిగించుచుండిరి**. ఇశ్రాయేలు రాజుల కాలములో ఈ విధంగా చేయుట వాడుక అయ్యింది. యూదా రాజైన ఆహాజు దినములలో ఆహాజు యావె మందిరపు తలుపులను మూసివేసి, మందిరపు ఉపకరణములను తెగగొట్టించాడు. అతడు అన్యదేవతలను పూజించి వాటికి ధూపము వేయుటకై బలిపీఠములను కట్టించుట ద్వారా తమ పితరుల ఎలోహీం అయిన యావెకు కోపం పుట్టించాడు. అతని తర్వాత రాజైన హిజ్కియా యావె యందు భయభక్తులు గలవాడై తన పితరుడగు దావీదు చర్యయంతటి ప్రకారం యావె దృష్టికి యదార్థముగా ప్రవర్తించెను. హిజ్కియా కాలంలో యావె మందిరంలో జరిగే కార్యక్రమాలన్నీ పూర్వవైభవాన్ని సంతరించుకొన్నాయి. బలిపీఠము మీద ....... **ఇశ్రాయేలు రాజైన దావీదు చేయించిన వాద్యములను వాయించుటతోను యావెకు స్తుతిగానము ఆరంభమాయెను. అంతసేపును సర్వసమాజము ఆరాధించుచుండెను. గాయకులు పాడుచుండిరి, బూరలు ఊదువారు నాదము చేయుచుండిరి**..... (2దిన 29:27-30). కొత్తనిబంధన కాలంలో భక్తులు కూడా సంగీతానికి ప్రాముఖ్యత ఇచ్చారు. ఈ క్రింది లేఖనాలను పరిశీలిస్తే మనకు స్పష్టమవుతున్నది. **ఒకనినొకడు కీర్తనలతోను సంగీతములతోను ఆత్మసంబంధమైన పాటలతోను హెచ్చరించుచు**........(ఎఫెసీ 5:19) **సంగీతములతోనూ, కీర్తనలతోనూ ఆత్మసంబంధమైన పద్యములతోను ఒకనికి ఒకడు బోధించుచూ**.....(కొలస్సీ 3:16)

పరిశుద్ధ గ్రంథము భారతదేశంలో ప్రవేశించిన తరువాత, తెలుగులోనికి తర్జుమా చేయబడిన తొలినాళ్ళలో ఎలోహీం యందు విశ్వాసముంచిన భక్తులు కొందరు ఆత్మపూర్ణులై ఎలోహీంను స్తుతించుచు కీర్తనలు రచించారు. అవి నేటికీ విశ్వాసుల నోళ్ళలో నానుతున్నాయి. అప్పట్లో కేవలం హార్మోనియం, తబలా, సైడ్ డ్రమ్స్, కంజీరాలతో అద్భుతమైన సంగీతము సృష్టించారు. ఆ సంగీతాన్ని జోడిస్తూ కీర్తనలు పాడుతుంటే ఎంతో ఉత్తేజం కలిగేది. ఇప్పుడు సాంప్రదాయక వాయిద్యాల స్థానములో ఎలక్ట్రానిక్ వాద్యాలు రంగప్రవేశం చేశాయి. ఎన్నో రకాల కీర్తనలు రాసేస్తున్నారు, పాడేస్తున్నారు. కాని వీటిలో ఆత్మసంబంధమైనవి చాలా తక్కువ. ఎన్నో రకాల వాయిద్యాలతో దాదాపు వందమంది గాయనీ గాయకులతో గ్రూప్‌సాంగ్స్ పాడించడం నేడు పెద్ద ఫ్యాషన్ అయ్యింది. వీటిలో హంగూ ఆర్భాటం తప్ప ఆత్మ సంబంధ కార్యాలు కనపడటంలేదు. కొందరైతే ఇంకో అడుగు ముందుకేసి నాట్యాలు కూడా చేసేస్తున్నారు. సినిమాల్లో ఉపయోగించే సంగీతం, పాటలశైలి క్రిస్టియానిటీలోనికి చొచ్చుకొని పోయింది. వాటి ప్రభావం వల్ల ఈ రోజుల్లో క్రిస్మస్ రోజున వేదికల మీద డాన్సులు చేయడం మామూలైపోయింది. అసలు క్రిస్మస్ అనేది తప్పు అంటే ఆ పేరుతో ఈ రకమైన ప్రోగ్రాములు నిర్వహించడం పెద్ద తప్పు. ఈ విధంగా డాన్సులు చేయడం తప్పు కదా అని ప్రశ్నిస్తే దావీదు నాట్యమాడలేదా అని ఎదురు ప్రశ్న వేస్తున్నారు. పరిశుద్ధాత్మపూర్ణుడైన దావీదు చేసిన నాట్యానికి, దురాత్మపూని వీళ్ళు వేసే పిచ్చిగంతులకి పోలికా? సైన్యములకు అధిపతియైన యావె మందసం ఓబేదెదోము ఇంటనుండి దావీదు పురమునకు వచ్చుచుండగా అది చూచిన రాజైన దావీదు సంతోషం పట్టలేక శక్తికొలది యావె సన్నిధిని గంతులు వేసి నాట్యమాడాడు. ఆ సంతోషంలో అతని శరీరముమీద బట్టలు ఉన్నది లేనిదీ పట్టించుకోలేదు. రాజంతటివాడు అలా చేయడం మీకాలుకు నచ్చలేదు గాని ఎలోహీం మెచ్చుకున్నాడు. ఇప్పటి నాట్యాలు మాత్రము ఆత్మ ప్రేరేపణ లేకుండా రోజుల తరబడి రిహార్సల్స్ వేసి చేసినవి. వీటిని చూసి పరమతండ్రి మెచ్చుకోడు సరికదా తన హృదయంలో నొచ్చుకుంటున్నాడు. ఇటీవల కాలంలో ఒక పేరున్న క్రైస్తవ బోధకుడు ఏర్పాటు చేసిన బహిరంగసభకు సంబంధించిన కార్యక్రమమును ఒక ఛానల్‌లో తిలకించడం జరిగింది. మీటింగ్ ప్రారంభమవగానే భోరున వర్షం కురవసాగింది. ఎంతో ప్రార్థన చేసినా తగ్గలేదు. ఇంక లాభం లేదనుకుని ఆ బోధకుడు ఒక పాట అందుకుని దానికి అనుగుణంగా డాన్స్ చేయడం మొదలు పెట్టాడు. అతని అనుచరులు ఇంకా మీటింగ్‌కు వచ్చిన వారందరు కూడా గంతులు వేయడం మొదలుపెట్టారు. ఇలా చేసినా వర్షం ఆగలేదు. కొంతసేపటికి గాని వర్షం తగ్గలేదు. అప్పటికి వీళ్ళందరూ తడిసి ముద్దయ్యారు. వీళ్ళ హడావిడి చూస్తే నాకు ఏలియా కాలం నాటి సంగతి జ్ఞప్తికొస్తున్నది. 400మంది బయలు ప్రవక్తలు బయలా!బయలా! అని అరచి గంతులు వేసి చివరకు వాళ్ళ శరీరాలను రక్తం కారేలా కోసుకున్నా బయలు అనే వాడే లేడు కాబట్టి వాడు ప్రత్యక్షం కాలేదు. ఏలియా నిజమైన ప్రవక్త కాబట్టి ప్రార్థన పూర్తవకమునుపే ఆకాశమునుండి అగ్ని దిగి పశువులను దహించివేసింది. ఏలియా ప్రార్థింపగా వర్షం కురవలేదు. మరలా ప్రార్థించగా వర్షం కురిసింది. వీళ్ళు ఏమైనా పరమతండ్రి చేత పంపబడ్డవారా వీళ్ళు ప్రార్థిస్తే వర్షం ఆగిపోవడానికి?

ప్రియమైన సహోదరీ సహోదరులారా! పరమతండ్రియైన యావె ఆజ్ఞాపించిన విధంగా మనం చేయకుండా మన స్వంత ఆలోచనలతో, స్వనీతితో ఎంతో ఘనమైన కార్యాలు చేసిన ఆయన వాటిని అంగీకరించడు సరికదా మిమ్ములను నేను ఎరుగను నాయొద్దనుండి పొండి అంటాడు (**మత్తయి 7:22**) యావె స్వకీయ సంపాద్యమైన ఇశ్రాయేలీయులు ఒక ప్రక్క నీతి, న్యాయం తప్పి ప్రవర్తిస్తూ మరో ప్రక్క యావెను ఆరాధించడానికి ఆయన సన్నిధికి వచ్చేవారు. కాని వీరి ఆరాధనను పరమతండ్రి అంగీకరించేవాడు కాదు. **"మీ పండుగ దినములను నేను అసహ్యించుకొనుచున్నాను; వాటిని నీచంగా ఎంచుచున్నాను; వాటిని నీచంగా ఎంచుచున్నాను; మీ వ్రతదినములలో కలుగు వాసనను నేను ఆఘ్రూనింపనొల్లను. నాకు దహనబలులను నైవేద్యములను మీరర్పించినను నేను వాటిని అంగీకరింపను; సమాధానబలులుగా మీరర్పించు క్రొవ్విన పశువులను నేను చడను. మీ పాటల ధ్వని నాయొద్దనుండి తొలగనియ్యుడి, మీ స్వరమండలములనాదము వినుట నాకు మనస్సులేదు. నీళ్ళు పారినట్లుగా న్యాయము జరుగనియ్యుడి, గొప్ప ప్రవాహము వలె నీతిని ప్రవహింపనియ్యుడి.** అని ప్రవక్తయైన ఆమోసు ద్వారా ఇశ్రాయేలీయులను హెచ్చరించాడు (ఆమోసు 5:21-27) ఈ రోజుల్లో కూడా క్రిస్మస్ గుడ్‌ఫ్రైడే, ఈస్టర్, న్యూఇయర్ అంటూ ఎంతో అట్టహాసంగా ఆచరిస్తున్నారు. ఇవేమీ ప్రవక్తయైన మోషే ద్వారా ఆజ్ఞాపించిన పండుగలు కావు. ఆయన యొక్క నియామక కాలములు లేవీయకాండము 23వ అధ్యాయములో వివరించబడ్డాయి. వాటిని వదిలేసి వేరే దినాలలో ఎంతో గొప్ప గాయనీ గాయకులచే ఎన్నో రకాల సంగీత వాద్యాలను ఉపయోగించి ఎంతో గొప్ప అర్థాన్నిచ్చే గీతాలను ఆలపించిన పాటలను ఎలోహీం తన చెవినిపెట్టడు. వాటిని పరిగణలోనికి తీసుకోడు. సాధారణంగా క్రీస్తు సంఘంవారు కానీయండి మరే ఇతర మతశాఖవారు కానీయండి పాత నిబంధన కొట్టివేయబడింది, క్రొత్త నిబంధన మాత్రమే అమలులో ఉంది అంటారు. అటువంటిది ఆమోసు గ్రంథంలోని లేఖనాన్ని పట్టుకొని ఎందుకు వీరి సంఘాలలో సంగీత వాద్యాలను నిషేధించారో క్రీస్తు సంఘంవారు సమాధానం చెప్పాలి. క్రైస్తవ బోధకులు తమ స్వార్థం కోసం లేఖనాలను ఉపయోగించుకుంటున్నారు. తమకు డబ్బు తెచ్చిపెట్టే లేఖనాలను తీసికొని వాటిని అస్తమానం విశ్వాసులకు చదివి, వినిపించి, వాటిమీద ప్రసంగాల మీద ప్రసంగాలు చేసి విశ్వాసులను బెదరగొట్టి మరీ డబ్బులు దండుకొంటున్నారు. నిత్యజీవానికి నడిపించే ఆజ్ఞలకు, కట్టడలకు సంబంధించిన లేఖనాల జోలికి మాత్రము అస్సలు పోరు. ఎవరైనా వాటిని ఎత్తి చూపితే అవి పాతనిబంధనలోనివి పాతనిబంధన కొట్టివేయబడింది అని విశ్వాసులను మభ్యపెడుతున్నారు. దశమభాగాలు, కానుకలు గురించిన లేఖనాల దగ్గరకొచ్చేసరికి పాత నిబంధన కొట్టివేయబడింది అంటారు. కాబట్టి క్రైస్తవ విశ్వాసులారా! జాగ్రత్త!! మీ బోధకులు, మీరు పరమతండ్రితో ఆటలాడుతున్నారు. కాబట్టి మీ పైన తీవ్రమైన ఆగ్రహంతో ఉన్నాడు. ఉగ్రత దినమున మిమ్ములనందరిని తన కోపాగ్నికి బలిచేయడానికి సిద్ధంగా ఉన్నాడు. కాబట్టి నేడైనా పశ్చాత్తాపపడండి, మారు మనస్సు పొందండి. స్వార్థపరులైన మీ బోధకుల కబంధ హస్తాలనుండి విడిపించుకొని మనకొరకు తన ప్రాణం పెట్టిన గొప్ప కాపరియైన యషువ నొద్దకు రండి. ఆయన మీకు నిత్యజీవమిచ్చుటకు మీ హృదయాలలో నిలిచి యున్నాడు. మీ మతశాఖల సిద్ధాంతాలను, వాటి తప్పుడు ఆచారాలను కట్టిపెట్టి సత్యమైన వాక్యాన్ని సాత్వికంతో అంగీకరించండి. మీ బోధకులు పరలోక రాజ్యానికి వెళ్ళరు. మిమ్మును కూడా వెళ్ళనివ్వరు. ఇది సత్యం!!

ఇక క్రీస్తు సంఘం వారి విషయానికి వస్తే తమ సంఘం పేరు బైబిల్‌లో ఉన్నదని, తమ సంఘాన్ని ఇతర సంఘాలవలె మానవులెవరూ స్థాపించలేదని సాక్షాత్తూ క్రీస్తే స్థాపించాడని గొప్పలు చెప్పుకుంటున్నారు. ఇదంతా పచ్చి అబద్ధం. అన్ని మతశాఖల్లాగే క్రీస్తు సంఘమును **అలెగ్జాండర్ క్యాంప్‌బెల్** అనునతడు 18వ శతాబ్దంలో స్థాపించాడు. ఇక ఇండియాలో **జె.సి.బెయిలీ** అనునతడు 1963సం॥రంలో స్థాపించాడు*(రెస్టోరేషన్ మెసెంజర్ నెం.3, ఆగస్ట్,అక్టోబర్,డిశెంబర్ 2001, వాల్యూమ్14,15,16).* అప్పటినుండి మాత్రమే క్రీస్తు సంఘం అనే మాట అమలులోనికి వచ్చింది. మరి అంతకు ముందు ఉన్న విశ్వాసులందరూ ఏ సంఘసభ్యులు? యషువ మెస్సీయ మరణించి, తిరిగిలేచిన తరువాత ఆయనయందు విశ్వాసముంచిన అనేకమంది హతసాక్షులయ్యారు వారందరూ ఏ సంఘసభ్యులు?? యషువ మెస్సీయ మూల రాయి అయిఉండగా అపోస్తలులు వేసిన పునాది మీద కట్టబడుతూ ఉన్నది జీవము గల ఎలోహీం సమాజము. భూమి నలుదిక్కులలో ఉన్న ప్రజలలో యషువ మెస్సీయనందు విశ్వాసముంచి, ఆయన ఆజ్ఞలను కట్టడలు పాటించుచున్నవారే ఆ సమాజ సభ్యులు. వీరు మాత్రమే యషువ మెస్సీయ ముఖదర్శనం చేయుచూ యుగయుగములు ఆయనను స్తుతించుచూ ఏ బాధాలేకుండా ఉంటారు. మిగిలిన వారందరూ ఆరని అగ్నిలో పండ్లు కొరుకుచూ యుగయుగములు బాధపడుతూ ఉంటారు. మన రక్షకుని నిజమైన నామం హెబ్రీ భాషలో **"యషువ మెస్సీయ".** కాని తర్జుమా చేసేటప్పుడు తర్జుమాదారులు సాతాను యొక్క ప్రభావానికి లోనై ఆయన పేరును భాషభాషకు మార్చివేసారు. మార్చడంలో ఇలా అలా కాదు ఏకంగా అన్యదేవతల పేర్లు పెట్టేసారు. ఆ విధంగా హెబ్రీ భాషలోని యషువ మెస్సీయ గ్రీకులోనికి వచ్చేసరికి ఈసస్‌క్రిస్టోస్, అంగ్లంలోనికి వచ్చేసరికి జీసస్ క్రైస్ట్, తెలుగులోనికి వచ్చేసరికి యేసుక్రీస్తు అయ్యింది. మెస్సీయ అను హెబ్రీ పదమునకు అభిషిక్తుడు అని అర్థం. కాని క్రీస్తు అను శబ్దమునకు అభిషిక్తుడు అని అనువదించారు. క్రీస్తు అనేది క్రైస్ట్ లోనుండి, క్రిస్టోస్ లోనుండి వచ్చినది. ఇంతకీ ఈ క్రిస్టోస్ అంటే సూర్యుడు. అంటే మీరు సూర్యుని ఆరాధిస్తున్నారన్నమాట. మీరు ఆరాధన చేసే రోజు కూడా సూర్యునిదే (SUN -DAY)ఇవన్నీ చూస్తే మీదొక విగ్రహారాధన సంఘం. ఆ సంగతి తెలుసుకోకుండా మాదే నిజమైన సంఘం, మేమే ఎత్తబడతాం అని కళ్ళు మూసుకొని పగటి కలలు కంటున్నారు. కాబట్టి కనీసం ఇప్పుడైనా కళ్ళు తెరచి వాస్తవాన్ని గ్రహించండి. అర్జంటుగా మీ సంఘం పేరు, మీ సిద్దాతములు మార్చుకోండి. లేకపోతే ఎత్తబడడం ఏమోకాని పాతాళంలోపలికంటూ దిగబడడం ఖాయం.

**యావెను స్తుతించుడి. ఆయన పరిశుద్ధ ఆలయమునందు ఎలోహీంను స్తుతించుడి. ఆయన బలమును ప్రసిద్ధిచేయు ఆకాశవిశాలమందు ఆయనను స్తుతించుడి. ఆయన పరాక్రమకార్యములనుబట్టి ఆయనను స్తుతించుడి. ఆయన మహా ప్రభావమునుబట్టి ఆయనను స్తుతించుడి. బూరధ్వనితో ఆయనను స్తుతించుడి. స్వరమండలములతోను, సితారాతోను ఆయనను స్తుతించుడి. తంబూరతోను, నాట్యముతోను ఆయనను స్తుతించుడి. తంతివాద్యములతోను, పిల్లనగ్రోవితోను ఆయనను స్తుతించుడి. మ్రోగు తాళములతో ఆయనను స్తుతించుడి. గంభీరధ్వనిగల తాళములతో ఆయనను స్తుతించుడి. సకలప్రాణులు యావెను స్తుతించుదురు గాక. యావెను స్తుతించుడి....ఆమెన్**

# యషువ మెస్సీయ కాడా-8 సీరియల్

అసలు యషువ మెస్సీయను బట్టే ప్రపంచ నలుమూలల సువార్త ప్రకటించబడి ఇశ్రాయేలీయుల ఎలోహీం వైపుకు ప్రజలు తిరుగుతున్నారు. రెండువేల సం॥ల క్రిందట యషువ పుట్టినది మొదలు, చనిపోయి తిరిగిలేచి సువార్త ప్రారంభం చేసిన నాటనుండి నేటివరకూ అనేకులు ఆయనను నమ్మి ఎలోహీంగా పూజిస్తున్నారంటే ఆయన ఎంత శక్తిమంతుడో వారికి తెలుసు. ఎంతోమంది దుర్మార్గులు, దుష్టులు, పాపులు, మారిపోయిన సన్నివేశాలు చరిత్రలో మనకు కనపడుతుంటే : దుష్టులైన యూదులు, మూర్ఖులైన యూదులు, గుడ్డివారైన యూదులు నేటికీ వారి మూర్ఖత్వమును, మెడవంచని నీచమనస్తత్వమును వదలక, యషువ మెస్సీయలో తప్పులు వెతుకుతూ దుష్టులను వెంటపెట్టుకొని ధూళిపోస్తూనే ఉన్నారు. **అట్టి ధూళియైన బోధయే యషువ మెస్సీయ కాడు అనునది.** మూర్ఖులైన యూదులెవరూ సువార్త చేయరు, గాని మారిపోతున్న యూదులను మారనివ్వకుండా వారి కమ్యూనిటీని కాపాడుకోవడం కోసం యషువ మెస్సీయపై బురద చల్లడం ప్రారంభించారు. యషువ మెస్సీయ జననం దగ్గరనుండి, వంశావళి నుండి, జీవితంనుండి, ఆయన బోధలనుండి, మార్పు చేయబడిన జనాంగంనుండి, యిబ్బందులకు గురిచేస్తూ వారి నాశనము వారు కోరుకుంటూ ఇతరులను అనేకులను నాశనమునకు నడిపిస్తూనే ఉన్నారు. కొంతమంది యూదులు యషువ ఒక ప్రవక్తలాంటివాడు అని అంటుంటే మరీ మూర్ఖులైన యూదులు యషువను అబద్ధ ప్రవక్త అంటున్నారు. ఎందుకంటే వాళ్ళు మెస్సీయను గూర్చి కొన్ని కలలు (పగటికలలు) కంటూ ఉండేవారు. వాళ్ళు కోరుకున్న/ఊహించుకున్న/అనుకున్న/ఎదురుచూసిన మెస్సీయ ఎలా ఉంటాడో చూద్దామా?

వాళ్ళు అనుకున్న మెస్సీయ వచ్చినప్పుడు,

- ప్రపంచంలో అందరికీ దైవీకమైన జ్ఞానం ఉండాలట,
- ప్రపంచంలో ఉన్న ఇశ్రాయేలీయులందరూ తమ దేశానికి తిరిగి రావాలట,
- ప్రపంచమంతా శాంతిగా ఉండాలట,
- ప్రపంచంలో ఉన్న మారణాయుధాలన్నీ నాశనమైపోవాలట,
- ప్రపంచంలో యుద్ధవాతావరణమంతా లేకుండా ఉండాలట,
- మందిరము తిరిగి అదే ప్రదేశంలో నిర్మింపబడాలట,
- శారీరక ఋగ్మతలు, బాధ మొ॥గు ఏమీ ఎవరికీ ఉండకూడదట,
- మలాకీలో చెప్పబడిన ఏలియాను పోలి మెస్సీయ రావాలట,
- ప్రపంచ దేశాలన్నీ యూదులకు అన్ని రకాల సహాయాలు చేయాలట,
- ఇశ్రాయేలుదేశానికి ఎల్లప్పుడూ శాంతి, సంతోషం ఉండాలట,
- యూదులు ఆత్మీయ జ్ఞానం ఆయన ద్వారా పొందుకోవాలట,
- ఐగుప్తు దేశంలో నది ఎండిపోవాలట,
- ప్రతీ గోత్రము వారు వారి స్వాస్థ్యము అనుభవించాలట,
- శత్రువు పూర్తిగా నాశనమైపోవాలట,
- మరణము అనేది ఉండకూడదట,
- మృతులు తిరిగి లేచి చూడాలట,
- మెస్సీయ అంటే పురుష-స్త్రీ ,కలయిక వలన పుడతాడట,
- దావీదు సింహాసనం పై ఎల్లప్పుడు ఆసీనుడై యుండాలట,
- మనవలె పెండ్లి చేసుకుని పిల్లలను కనాలట,
- ప్రపంచానంతటినీ యెరూషలేమును ప్రధానకేంద్రంగా చేసుకొని ఏలాలట.

ఇలాంటివి ఇంకా ఎన్నో ఉన్నాయి, అవి అన్నీ మెస్సీయ వచ్చి చేస్తాడట. ఇవన్నీ చేసినవాడే మెస్సీయ అవుతాడట. గనుక పై పనులు చేసే వ్యక్తి కోసం వారు ఎదురు చూస్తున్నారు. యషువ మెస్సీయ అయితే వాటన్నిటికీ వ్యతిరేకంగా ఉన్నాడు. గనుకనే యూదులు యషువను మెస్సీయగా నమ్మడం లేదట. ఈ మూర్ఖ యూదుల అజ్ఞానానికి జోహార్లు.

యషువ పుట్టిననాటినుండే ఇశ్రాయేలు దేశం కలవరంతో నిండిపోయింది. యషువ చిన్నతనం నుండే యూదుల రబ్బీలను (బోధకులను) కలవరపరుస్తూనే ఉన్నాడు. తన బోధలతో మోసగాండ్రైన, వేషధారులైన రబ్బీలను పగలగొట్టాడు. వారి మోసాలను, వేషధారణను ఖండితంగా, నిశితంగా ఖండించి, బుద్ధిచెప్పెడివాడు. వారి అక్రమ వ్యాపారాలను ధ్వంసం చేసాడు. రాజ్యాన్ని వణికించాడు, అధికారులను నివ్వెరపరచాడు. వారి ఊహలు లేక వారి ఎదురుచూపులు తప్పు అని ఋజువుపరిచాడు. లేఖనములు ఎరుగని అంధత్వం వారికి ఆవరించింది. అన్యజనులకు వెలుగు ప్రసాదించబడింది. యూదులు అంధులై అక్కడే చచ్చారు. అట్లా చచ్చిన వారి దగ్గరకు యషువ మెస్సీయ నామంలోఉన్న భ్రష్టులు పరుగెట్టి వాళ్ళ తప్పుడు బోధ నేర్చుకొని విర్రవీగుతున్నారు.

– ఒకడంటాడు:అన్యుడు సున్నతి పొందితే యూదుడైపోతాడట. మరి వాడు ఏ గోత్రంలో చేరతాడు? ఇశ్రాయేలు 11 గోత్రాలకు యాజకత్వం చేయవలసినవారు లేవీయుడే గాని అన్యుడు కాడే? షెడ్యూలు కులంలో పుట్టిన వీరు సునగోగులు కట్టి రబ్బీ అంటే కుదురుతుందా? వీరు యూదులని ఇండియన్ గవర్నమెంట్ సర్టిఫై చేసిందా? లేక జనాభా లెక్కలలో వీరు యూదులని నిరూపణ చేయగలరా?ఇలాంటి తప్పుడు సన్యాసులను గూర్చే ప్రకటన 2:9 హెచ్చరిస్తున్నది. అయినా యషువ మెస్సీయ వచ్చాక యూదుడనీ-అన్యజనుడనీ భేదం లేదని వాక్యం చెపుతుంటే (గలతీ 3:27,28) ఎక్కడ నుండి వచ్చారీ యూదులు కాని యూదులు?(యూదుల వేషం ధరించిన మోసగాళ్ళు)

యషువ మెస్సీయ యూదుల ఆలయం నాశనం అయ్యిపోతుందని ప్రవచించాడు. అది A.D.70లో టైటస్ ద్వారా నాశనం చేయబడి నేటికీ యూదులకి ఆలయం లేకుండా పోయింది. మరి ఇంత గొప్ప పరమభక్తులు ఆలయాన్ని ఎందుకు నిలువబెట్టలేదు? మెస్సీయ వచ్చి నిలబెడతాడట అని ఏడుస్తున్నారు గాని ప్రపంచంలో ఎన్నో ఆలయాలు యషువ మెస్సీయ కట్టుచున్ననూ వాటిని ఈ అంధులు (యషువను మెస్సీయగా నమ్మని యూదులు+వారి నీచఅనుచరులైన అన్యజనులు) చూడలేకపోతున్నారు. ఇది అన్యజనుల కాలమని, ఇది పూర్తి అయ్యేవరకూ వారు యూదులు అంధత్వంలో ఉంటారని వాక్యం చెపుతుంటే, వీళ్ళు మనదగ్గర తోక జాడించుటఏమిటి?

– నెట్‌లో ఒక యూదునితో వాదిస్తుంటే, క్రొత్తనిబంధనలో ఎన్నో తప్పులున్నాయన్నాడు. నీ తోరాలో నేను చూపిస్తాను అని కొన్ని చూపించి సమాధానం అడిగితే సరియైన సమాధానం రాలేదు. **నీవు క్రొత్తనిబంధనలో ఎలాంటి తప్పులైతే చూపించగలవో, అలాంటివి నేను ఆదికాండం నుండి మలాకీ వరకూ గల పుస్తకాలలో చూపించగలను.** వాటికి నీవు సమాధానం చెపుతావా? అని అడిగితే స్లిప్ అయ్యిపోయాడు.

– కన్యక గర్భం ధరించడం నమ్మడట, మరి యోనా తిమింగళం కడుపులో 3దినాలు ఉండి రావడం, గర్భం ఉడిగిన శారా బిడ్డను కనడం, నేనెలా నమ్మాలి? నీవు ఎలా నమ్మావు? అని అడిగితే సమాధానం లేదు. ఇలాంటివి అనేకమైనవి అడిగాను: ఈ దుష్టులు ఎంతసేపూ, యషువను, యషువ బోధను, ఆయన అనుచరులను, వారి బోధలను తప్పుపట్టాలని, వారిపై బురద చల్లాలని చూస్తుంటారు గాని అర్థం చేసుకోవడానికి ప్రయాసపడరు.

– విదేశాలలో ఉన్న యూదులు యషువను అబద్ధ ప్రవక్త అంటుంటే, ఇండియాలో ఉన్న ఒకడు యషువను ప్రవక్త అంటాడు. అయినా యూదామతం బోధించేవాడికి మలాకీతో ప్రవక్తలు అంతమయ్యిపోతే; యషువను ప్రవక్త అని ఎలా అంటున్నాడు? అంటే వీడికి, వీడి బోధకి తల-తోక తెలియదని అర్థం అవుతుంది.

– యషువ మెస్సీయను, ఆయన అనుచరులను వెక్కిరించువారు 100% సాతాను సంబంధులు మాత్రమే. ఒక మూర్ఖుడు రక్తం విషయంలో వెక్కిరించడం మొదలెట్టాడు. యషువ మెస్సీయ తోరాకి వ్యతిరేకంగా రక్తం త్రాగమన్నాడట. తోరాలో ఏ రక్తం తినకూడదని చెప్పాడో ఇతడికి తెలియదు. అసలు రక్తం గూర్చి తోరా ఏమి చెప్తుందో, రక్తం ద్వారా వచ్చిన లాభ-నష్టాలు ఇతడికి తెలుసా? బలుల రక్తం ద్వారా మనిషికి పాపక్షమాపణ జరిగింది. అదీ ఇతడికి తెలియదు గాని వెక్కిరిస్తాడు. తిరగేసి మనం వాక్యం ద్వారా వెక్కిరించామనుకోండి, ముఖం ముడిచేసుకుంటాడు. హెబ్రీ 9:18-22. యూదయ మతాన్ని బోధించేవాడెవడైనా ఆదికాండం-మలాకీ వరకూ ఉన్న విషయాలే మాట్లాడాలి. వాటికే సమాధానం చెప్పాలి. మెస్సీయ చేసిన క్రొత్త నిబంధనను నమ్మని వాడికి ఆయనను గూర్చి వ్రాసిన పుస్తకాల సంగతి ఎందుకు? తోరా ప్రకారం కూడా కొంచెం రక్తం తినవచ్చని ఒక సహోదరుడు చూపించిన వాక్యం చూపిస్తే: నిర్గమ 12:7, ఇంగ్లీషు బైబిల్లో అలా లేదన్నాడు. "అధ్యయన బైబిలు" తీసి చదవమన్నాను. మరలా సమాధానం వ్రాయలేదు.

– దాని చంపి దాని రక్తము కొంచెము తీసి, తాము దాని తిని ఇండ్ల ద్వారబంధపు రెండు నిలువు కమ్ముల మీదను పై కమ్మిమీదను చల్లి – నిర్గమ 12:7....పరిశుద్ధగ్రంథము

– దాని చంపి దాని రక్తము కొంచెము తీసి, తాము దాని తిని యిండ్ల ద్వారబంధపు రెండు నిలువు కమ్ముల మీదను పైకమ్మి మీదను చల్లి – నిర్గమ 12:7.........అధ్యయన బైబిలు

ఇప్పుడు ఇంగ్లీషు బైబిలులో చూద్దాం:

Exodus 12:7 And their blood shall be placed on the two-side frames of the door of every home and on the panel above the door. Use the blood of the lamb eaten in that home.

***The Way The Living Bible Illustrated***

ఆర్.సి.యమ్ బైబిల్లో చూడమన్నాడు: సరే, నీవు ఆర్.సి.యమ్ బైబిలు నమ్ముతావా? అని యెషయా 53:10 చూడమన్నాను. ఎందుకంటే ఈ వ్యక్తి ఒకసారి బలి అనేమాట లేదని అన్నాడు. దానికి సమాధానం లేదు. అసలు ఇతడి టెక్స్ట్‌బుక్ ఏమిటి? ఇతడు బోధించే తోరా పుస్తకం ఏది? అని అడిగినా సమాధానం లేదు. **కుప్పిగంతులు, కప్పగంతులు వేయడానికి, అది చూడు, ఇది చూడు అని ఏడుస్తాడు గాని అసలు ఇతడు బోధించే బైబిలు ఏ బైబిలు? ఇతడు ఏ బైబిలు నుండి ఇతడి సిద్ధాంతమును ఋజువు చేస్తాడు?** ఒకసారి ఆది 18:1 చూపిస్తే, హెబ్రీ బైబిల్లో అలా లేదు అన్నాడు. ఏ హెబ్రీ బైబిలు? అని అడిగితే సమాధానం లేదు. హెబ్రీ బైబిల్లో "దేవదూతలు" అని ఉన్నాయట. అయితే మీరే చూడండి హెబ్రీ బైబిల్లో ఏమని ఉందో!

Gen 18:1 **Yahweh** appeared to him at the Oak of Mamre…...................***The Jerusalem Bible***

Gen 18:1 And **Hashem** appeared unto him in the terebinth trees of Mamre; and he sat in the entrance of the ohel (tent) in the heat of the day;..................................***Orthodox Jewish Bible***

పిచ్చిపిచ్చి నాటకాలు ఆడుతూ యూదుల్లా వేషం వేసి, ప్రజలను మోసం చేస్తూ తిరిగే వీళ్ళా యషువ మెస్సీయను, ఆయన బోధను వెక్కిరించడం?

– నీవు ఎవరిని, ఎంతమందిని తీసుకొనివస్తావో అందరినీ తీసుకొని మలికిపురం రమ్మన్నాను. ఎందుకంటే మొత్తం అన్ని రకాల బైబిల్సు, ఎక్విప్‌మెంట్ అంతా నాదగ్గర ఉంది. నీవో-నేనో తేల్చుకుందాం రమ్మన్నాను. మలికిపురం రాడట. నేను రాజమండ్రి రావాలట. ఇతడి సోది బోధ వినడానికి;ఇతడికి నిజంగా మానవత్వం ఉంటే;

– ఇతడు ఏ బైబిలు నుండి ఇతడి బోధను ఋజువు చేస్తాడో ఆ బైబిలు ఏమిటో నాకు చెప్పమనండి. దానిలోనుండే చూపిస్తాను, దానిలోనుండే మాట్లాడతాను.

– ఇతడి బైబిలు నుండే మెస్సీయకు సంబంధించిన ప్రవచనాలు చూపించాలి. ఇంతవరకూ నేను పత్రికాముఖంగా గాని యస్.యమ్.యస్‌ల ద్వారా గాని అడిగిన ఏ ప్రశ్నలకు సరియైన సమాధానం యివ్వలేదు. లక్ష ప్రశ్నలు అడిగినా సమాధానం చెప్తాను అంటాడు. కాని, ఏ చిన్న ప్రశ్నకి ఖచ్చితమైన సమాధానం వాక్యం ద్వారా ఋజువు చేస్తూ ఇంతవరకూ చెప్పలేదు. అలాంటి వ్యక్తితో డిబేట్ ఏమిటి? నేను పబ్లిక్‌లో పత్రికా ఎడిటర్‌గా ఉన్నాను. ప్రతీది రిఫరెన్సులతో సహా చూపిస్తున్నాను. ఇతడ్ని కూడా ఆత్మీయ జ్ఞానంగాని,వాక్య పరిజ్ఞానం గాని ఉంటే నాకులా చూపించమనండి. యషువ యూదుడే కాడని వ్రాసాడు. యషువ యూదుడు కాకపోతే ఇతడు యూదుడా? లేక ఇతని తండ్రి,తల్లి యూదులా? షెడ్యూలు కులంలో పుట్టి సున్నతి చేయించుకున్నవాడు యూదుడైపోతాడా? సున్నతి ఎక్కడ చేయించుకోవాలి? ఎవరిదగ్గర చేయించుకోవాలో ఇతడికి తెలుసా? ఇతని చెత్త బోధకు సమాధానంగా Yahshua-is-Messiah@yahoogroups.com లో ఈ క్రింది వ్యాసాలు పొందుపరిచాము. ఎవరైనా చదువుకొని సత్యమును తెలుసుకోవాలనే అభిలాషగలవారు Yahshua-is-Messiah-subscribe@yahoogroups.com లో జాయిన్ అయ్యి సత్యమును గ్రహించి ఇతని అబద్ధబోధను విడనాడండి.

1. యషువ యే యావె అయితే, "నా తండ్రి నాకంటే గొప్పవాడని" ఎందుకు అన్నాడు?"
2. యషువ యే యావె అయితే, "ఎలోహీం ఒక్కడే సద్బోధకుడు అని ఎందుకు అన్నాడు?"
3. యషువ యే యావె అయితే, "ఎవరికి ప్రార్థన చేసినట్లు? తనకు తానే ప్రార్థన చేసుకున్నాడా?"
4. యషువ యే యావె అయితే, "తన రెండవ రాకడ గూర్చి తనకు ఎందుకు తెలియదన్నాడు?"
5. యషువ యే యావె అయితే, "నా ఎలోహా, నా ఎలోహా అని ఎందుకు పిలిచాడు?"
6. యషువ యే యావె అయితే, "నేనే ఎలోహీంని అని ఎక్కడైనా చెప్పాడా?"
7. యషువ యే యావె అయితే, "ఎందుకు చనిపోయాడు? ఎలోహీం చనిపోడుకదా?"
8. ఒకరి పాపం కొరకు వేరొకరు చనిపోరు కదా? (యూదుల పాపముల కొరకు జంతువులు చనిపోలేదా?)
9. ఎలోహీం నరుడు కాడా! మరి నరులను సృష్టించినది ఎవరు?
10. హోషేయ 11:1 ని మత్తయి తప్పుగా ఆపాదించాడా?
11. మీకా 5:1,2 ని మత్తయి తప్పుగా వ్రాసాడా?
12. యెషయా 7:14 లోని వ్యక్తి కన్య గాక స్త్రీ ఎలా అయ్యింది?
13. జెకర్యా 12:10 యషువకి సంబంధించినది కాదా?
14. యెషయా 53:10 పాపపరిహారార్థబలి యషువ కాదా?
15. కీర్తనలు 2:12 లోని ప్రవచనం ఇశ్రాయేలు రాజైన యషువది కాదా?
16. కీర్తనలు 34:20 ప్రవచనం యషువకు సంబంధించినది కాదా?
17. కీర్తనలు 22:16 ప్రవచనం యషువకి కాక దావీదుదెలా అవుతుంది?
18. కీర్తనలు 110:1 లోని వివరణ.
19. కీర్తనలు 16:9,10 యషువ పునరుత్థానమును గూర్చిన ప్రవచనం కాదా?
20. యషువ మెస్సీయలోని దైవత్వ-మానవత్వ లక్షణములు
21. మెస్సీయను ఆరాధించుట తప్పా? లేఖనాలలో ఎక్కడుంది?
22. మెస్సీయను ఆరాధించుట విగ్రహారాధనా? బుద్ధిలేని యూదుల బోధకు సమాధానం
23. కుమారులు తండ్రుల పాపములను ఏల భరించుచున్నారు?
24. అదోనై/యావె మార్పులేనివాడా?మారువాడా?
25. యావెను ఎవరూ ఎప్పుడూ చూడలేదా?
26. మత్తయి-లూకా వంశావళులలోని మర్మము.
27. యషువ నజరేతువాడు కాడా? నజరేతు నుండి రాలేదా?
28. రక్తము తినకూడదా? ఏ రక్తము తినకూడదు?
29. యషువ యూదుడు కాక, నీకులా షెడ్యూలు కులంలో పుట్టాడా?
30. యెషయా 53వ అధ్యాయమును వక్రీకరించుచున్నది యూదులు కారా?
31. యషువయే మెస్సీయ అనే లేఖనముల ఋజువులు
32. యెషయా 7:14, ఆది 24:43, నిర్గమ 2:8, కీర్తనలు 68:25, సామెతలు 30:19, ప॥గీ 1:3, 6:8ల లోని అల్మా అంటే కన్యక అనే అర్థం. స్త్రీలు అని కాదు. ఋజువులు చూసుకోండి.
33. కీర్తనలు 40వ అధ్యాయం యషువ పునరుత్థానమును గూర్చినది కాదా?
34. కన్యక గర్భం ధరించుట విగ్రహారాధన అయితే, యోనా చేప కడుపులో 3దినములు ఉండుట ఏమౌతుంది?
35. యషువ మెస్సీయ చేసిన అద్భుతములు మేజిక్ అయితే, తోరాలో యావె చేసిన అద్భుతములు ఏమౌతాయి?
36. బలిలేకుండా ప్రార్థనలతోనే పాపములు పోతే, యావె బలులు ఎందుకు కోరినట్లు? యావె బలులుకోరలేదా?
37. అన్యుడు సున్నతి పొందితే యూదుడైపోతాడా? అయితే వాడు ఏ గోత్రానికి చెందుతాడు? వాడి లేవీయాజకుడెవడు? వాడు ఎక్కడ మందిరానికి (బలులు అర్పించే) వెళ్ళాలి?
38. బలులు లేని మీ పెదవుల ప్రార్థన యావె వింటాడా?
39. తోరా మాత్రమే లేఖనములా? యషువ మాటలు లేఖనములు కావా? తోరా ఇచ్చింది యషువ కాదా?
40. యషువ అబద్ధ ప్రవక్త అయితే, మీ ప్రవక్తలు అబద్ధికులు కారా? వారేగదా! యషువను గూర్చి ప్రవచించింది?

పై ప్రశ్నలన్నిటికీ సమాధానములు పొందుపరచుట జరిగినది. అదే విధంగా వీరి కొరకే ప్రత్యేకంగా ఒక వెబ్‌సైట్‌ను పెట్టాము. అందులో కూడా వీళ్ళకు సంబంధించిన ప్రశ్నలకు జవాబులు పొందుపరిచాము. దానిని కూడా మీరు పరిశీలించి సత్యమును గ్రహించండి. **www.yahshuaismessiah.hd1.in**

**ఎడిటర్ నోట్**

ప్రియ పాఠకులకు షలోం. పత్రికను ఉచితముగా పొందుచున్నవారు తప్పక సం॥ర చందా రూ. 50/- పంపి పత్రికను పొందవలెను. ఈ పరిచర్య ద్వారా బాప్తీస్మము పొంది సత్యములో నడచుచున్న సహోదరులు తప్పక పత్రిక పరిచర్యకై సహకరించవలెను. దూరముగా ఉన్న సహోదరులు తమ కానుకలను ఆన్‌లైన్ ద్వారా పంపించవచ్చును.

Isaac E. Kusuma
Online A/C No. **10664134898**
Bank Code 0885
SBI, Narsapur, W.G.Dt

Isaac E. Kusuma
Online A/C No.**ABG 0361-1002500102**8
Bank Code 0361
Andhra Bank, Malikipuram

**Printed, Published and Owned by Isaac. E. Kusuma and Printed at Ratna Offset, Malikipuram -533 253. E.G. Dt. and Publsihed at Malikipuram Editor Isaac E. Kusuma.** **All rights reserved**